# India-China consultations on UNSC Issues

February 09, 2021

---

# యూఎస్ఎస్సీ అంశాలపై భారత్-చైనా సంప్రదింపులు

ఫిబ్రవరి 09, 2021

1. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి సంబంధించిన అంశాలపై భారత్ మరియు చైనాలు నేడు వీడియో టెలీ కాన్ఫరెన్సింగ్ (వీటీసీ) ప్లాట్‌ఫామ్ ద్వారా ద్వైపాక్షిక సంప్రదింపులు జరిపాయి.

2. చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అంతర్జాతీయ సంస్థలు మరియు సదస్సుల విభాగం డైరెక్టర్ జనరల్ శ్రీ యాంగ్ తావో నేతృత్వం వహించారు. భారతీయ ప్రతినిధి బృందానికి జాయింట్ సెక్రటరీ (యూఎన్‌పీ & సమిట్స్) శ్రీ ప్రకాశ్ గుప్తా సారధ్యం వహించారు. ఆయనతో పాటు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)కు చెందిన తూర్పు ఆసియా (ఈఏ) మరియు ఐక్య రాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక (యూఎన్ఈఎస్) విభాగాలు అలాగే న్యూయార్క్‌లోని భారతీయ శాశ్వత మిషన్ ఇంకా బీజింగ్‌లోని భారతీయ రాయబార కార్యాలయాల అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు.

3. యూఎన్ఎస్సీ అంజెండాకు సంబంధించి విస్తృత స్థాయి అంశాలను ఇరు పక్షాలు చర్చించాయి. తన యూఎన్ఎస్సీ సభ్యత్వ కాలంలో ప్రాధాన్యాల గురించి చైనా పక్షానికి భారత్ పక్షం వివరించింది. యూఎన్ఎస్సీ అజెండాపై కీలక అంశాల విషయంలో తమ సంప్రదింపులను కొనసాగించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 09, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.